తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 151 మంగళవారం 2 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5

## గవర్నర్ రాధాకృష్ణన్‌తో

# సిఎం రేవంత్ భేటీ

**- కేబినేట్ విస్తరణ, అసెంబ్లీ సమావేశాలపై ఊహాగానాలు**
**- నామినేటెడ్ ఎమ్మెల్సీలపైనైఆ చర్చించి ఉంటారని టాక్**




హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరార యిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురు చూస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు. ఇదిలావుండగా 2లో

# ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు



**- బెయిల్ పిటిషన్ తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు**
**- సుప్రీంను ఆశ్రయించే యోచనలో లాయర్లు**

న్యూఢిల్లీ,జూలై1 తెలంగాణ ముచ్చట్లు : ఢిల్లీ హైకోర్టులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై ఢిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు తిరస్కరించింది. లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరిం చారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఈడీ, సీబీఐ కేసులో అరెస్టై.. తీహార్ జైల్లో ఉన్న కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రెండు 2లో

## నిరుద్యోగులకు మద్దతుగా వెళ్లిన పల్లా అరెస్ట్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : భారాసకు చెందిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ ఆసుపత్రిలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్ నాయక్‌ను పరామర్శించేందుకు పల్లా వెళ్లారు. ఈ క్రమంలో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేసి బొల్లారం పీఎస్‌కు తరలించారు. భారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా పలువురిని అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావుతీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల డిమాండ్ల పరిష్క 2లో

## కమిషన్ ముందు

# సమాధానం ఇవ్వాలి

**- అవినీతి కప్పిపుచ్చుకునేందుకే హైకోర్టులో పిటిషన్**
**- కెసిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**



హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : దమ్ముంటే విద్యుత్ విచారణ కమిషన్ ముందుకు వచ్చి సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు కెసిఆర్‌ను డిమాండ్ చేశారు. జస్టిస్ నర్సింహరెడ్డి కమిషన్‌ని రద్దుచేయమంటూ మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ హైకోర్టు మెట్లు ఎక్కాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. దాన్ని తిరస్కరిస్తూ హైకోర్ట్ తీర్మానం ఇచ్చిందని చెప్పారు. కేసీఆర్, నర్సింహారెడ్డి కమిషన్‌కి హాజరు కావాలని ఖచ్చితంగా నిజాలు బయటకు రావాలని అన్నారు. కేసీఆర్ విచారణ జరపమని సవాల్ విసిరి ఇప్పుడు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బహిరంగంగా తక్కువ ధరకు దొరుకుతున్నా, ఛత్తీస్‌గఢ్ నుంచి ఎక్కువ ధర పెట్టి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ పైన కూడా ప్రస్తుతం విచారణ జరుగుతుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణలో 2014 తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం 2లో

# నార్సింగ్‌లో ఇంజనీర్ హత్య కేసు ఛేదన

**- అక్రమ సంబంధం కాణంగానే హత్య**
**- వివరాలు వెల్లడించిన పోలీసులు**

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : నార్సింగిలో దారుణ హత్యకు గురైన ఇంజనీర్ ఇదాయత్ ఆలీ హత్య కేసులో విస్తుపోయే నిజాలను పోలీసులు బయటపెట్టారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. దుబాయ్‌లో ఇంజనీర్ గా పనిచేస్తున్న ఆలీకి గోల్కొండ ప్రాంతానికి చెందిన సీమా బేగంతో అక్రమ సంబంధం ఉంది. అయితే హిదాయత్ దుబాయ్ వెళ్లిన తరువాత ఓ ఫంక్షన్ లో ఆమెకు సయ్యద్ ఆరిఫ్ తో పరిచయం ఏర్పడింది. ఆరిఫ్ వీడియోగ్రాఫర్ గా పనిచేస్తాడు. అయితే ఆరిఫ్ తో ఏర్పడిన పరిచయం అక్రమ సంబంధానికి దారితీసింది.దీంతో సీమా ఇద్దరితో అక్రమసంబంధాన్ని కొనసాగించింది. పదిహేను రోజుల క్రితం ఆలీ దుబాయ్ నుంచి హైదరాబాద్ కు వచ్చేశాడు. తిరిగి దుబాయ్ వెళ్తున్న క్రమంలో సీమా బేగాన్ని కలవాలని.. మంచిరేవులకు వచ్చాడు. కారులో సీమాతో శృంగారం చేస్తుండగా ఆరిఫ్ వీడియోలో రికార్డు చేశాడు. దీంతో 2లో

# తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు

**- వైద్యానికి పెద్దపీట వేస్తానని..కార్పోరేట్‌కు దాసోహం**
**- సిఎం రేంవత్ తీరుపై మండిపడ్డ బిజెపి నేత ఏలేటి**



హైదరాబాద్, జూలై 1తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి దిల్లీలో తాకట్టు పెట్టారని భాజపా శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. వైద్యానికి పెద్దపీట వేస్తామన్న ముఖ్యమంత్రి కార్పొరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. వరంగల్‌లో కార్పొరేట్ ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించి.. కార్పొరేట్‌ను ప్రోత్సహిస్తున్నారన్నారు. గాంధీ ఆసుపత్రి వద్ద మీడియాకు ఆంక్షలు విధించడమే ప్రజాపాలనా అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతపై కనికరం లేకుండా లాఠీఛార్జ్ చేయించడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పటి వరకు భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారి ఇళ్ల ముందు చావు డప్పు కొట్టమన్నారు. ఇప్పుడు భారాస ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకుంటోంది. మరి ఆ 2లో

# అనుమతి లేని బిఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

**అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు**



నల్లగొండ, తెలంగాణ ముచ్చట్లు : ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును కూల్చివేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. పేదలకు ఇండ్లు కట్టుకుంటే అధికారులు ఊరుకోరని, బీఆర్ఎస్ ఆఫీసు విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. దాదాపు రెండు కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేసి పార్టీ ఆఫీసు నిర్మించారని అన్నారు. ఇప్పటికే రెండు నోటీసులు ఇచ్చినట్టు మున్సిపల్ కమిషనర్ తెలుపగా.. దానిని వెంటనే కూల్చివేయాలని అన్నారు. మంత్రిగా 2లో

# మరో ఎనిమిది మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, జూలై1తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో ఎనిమిది మంది ఐపిఎస్ అధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిని బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా సుభాశ్ నియమితులయ్యారు. కొత్తగూడెం ఓఎస్డీగా పరితోష్ పంకజ్‌ను, ములుగు ఓఎస్డీగా మహేశ్ బాబా సాహెబ్ ను, గవర్నర్ ఓఎస్డీగా సిరిశెట్టి సంకీర్త్ నియమితులయ్యారు. భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్‌ను భైంసా ఏఎస్పీగా అవినాష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డిని, ఏటూరునాగారం ఏఎస్పీగా శివమ్ ఉపాధ్యాయను నియమిస్తూ ఉత్వర్తులు జారీ అయ్యాయి.

# సంపాదకీయం

## సత్వర న్యాయం..చట్టాల లక్ష్యం కావాలి !

బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్దితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యల ను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది.

## తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులకు అభయహస్తం అందిచాలి

### -పోలీస్ కమిషనర్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కుటుంబ ఆధరణ కరువై, తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులకు అభయ హస్తం అందిచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. అపరేషన్ ముస్కాన్ - 10 కార్యక్రమంలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ సోమవారం ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. జూలై 1 నుంచి నెల పాటు జరిగే కార్యక్రమంలో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న చిన్నారులను, ట్రాఫికింగ్ ద్వారా వివిధ వ్యవస్థల్లో బందీలైన వారిని గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని అన్నారు. అలాగే తల్లిదండ్రులు లేని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు తరలించి వారి బాధ్యతలను సంబంధిత విభాగాలకు అప్పగించనున్నారు. చదువుకోవాలనే తపన ఉన్నప్పటికి కుటుంబ ఆర్ధిక పరిస్థితులు సహకరించకా పనివాళ్లుగా మిగిలిపోతున్న చిన్నారులను చేరదీసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన అపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ మంచి ఫలితాలను ఇస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది నుండి ఇప్పటివరకు 184 మంది చిన్నారులను రెస్క్యూ చేసి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా బాలలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న యాజమానులపై 67 మందిపై ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం జరిగిందన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 ఏళ్లలోపు తప్పిపోయిన, వదిలేసిన, కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే.. అలాంటి వారి సమాచారం అందిస్తే వారిని రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలలతో బలవంతంగా భిక్షాటన చేయించిన వారిపై, వెట్టి చాకిరి చేయించిన వారిపై కేసులు యధావిధిగా నమోదు చేయాలన్నారు. ఈ ఆపరేషన్ లో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ విభాగం, కార్మికశాఖ, కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ, లీగల్ సర్వీసెస్ అథారిటీ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ , ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, ఎస్సైలు శ్రీకాంత్, సీసీఆర్బీ ఏఎస్సై జోతి పాల్గొన్నారు.

## తిరిగి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్సీ సారయ్య

### సంప్రదింపులు పూర్తయినట్లు సమాచారం

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు : వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన భారాస ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హస్తం గూటికి చేరడం దాదాపు ఖాయమైంది. ఆయనతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మరో ఇద్దరు ఎమ్మెల్సీలు సైతం కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది. శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ సారయ్యతో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కొంతసేపు ఏకాంతంగా మాట్లాడారు. సారయ్యతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీల చేరికలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. రెండు నెలల క్రితమే సారయ్య కాంగ్రెస్‌లో చేరుతారని భావించారు. అయితే ఆయనతో పాటు ఒకేసారి 10 మంది భారాస ఎమ్మెల్సీలను చేర్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై సారయ్యను సంప్రదించగా.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డితో చర్చించి ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌కే చెందిన సారయ్య గతంలో మంత్రిగా పనిచేశారు. బిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీ అయ్యారు.

## అనుమతి లేని బిఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

తాను ఆదేశాలు జారీ చేస్తున్నానని చెప్పారు. ఆగస్టు 15లోపు 32 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేస్తున్నామని మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేస్తున్నామన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి కూడా సీఎంరేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడానికి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. పైసా పైస పోగు చూసి రైతులకు సహాయం చేస్తున్నామన్నారు. యావత్ తెలంగాణ రైతులకు అండగా ఉంటామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన రైతు రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం కలగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, అందుకు రైతు రుణమాఫీ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. నాగార్జునసాగర్, ఏఎంఆర్పీ ప్రాజెక్టుల కింద లక్షల మంది రైతులు బత్తాయి రైతులు ఉన్న జిల్లాగా నల్గొండ జిల్లాకు పేరున్నదన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు

ఎమ్మెల్యేల ఇంటి ముందు ఏ డప్పు కొట్టాలో చెప్పాలని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేద్దామంటే అందుబాటులో ఉండటం లేదు.. సమయం ఇవ్వడం లేదు. పౌర సరఫరాల శాఖ అవినీతిపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పడం లేదు. పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ.. అతిపెద్ద కుంభకోణానికి పాల్పడుతు న్నారు. నీటి పారుదల, పౌర సరఫరాలశాఖలో జరుగుతున్న అవినీతిని ఆధారాలతో సహా త్వరలో బయట పెడతా. అవినీతిని అసెంబ్లీలో ప్రశ్నిస్తా.. మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తా. దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ ఇస్తున్నాం. త్వరలో పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేస్తాం. దానం ఒక పార్టీ ఎమ్మెల్యేగా ఉండి.. మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేశారు అని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు.

## నార్సింగ్‌లో ఇంజనీర్ హత్య కేసు ఛేదన

ఆలీని బెదిరించడం మొదలుపెట్టాడు. డబ్బులు ఇస్తానని ఆలీ బ్రతిమిలాడాడు. ఈ క్రమంలో మాట్లాడుకుందామని ఓ నిర్మానుష ప్రాంతానికి వెళ్లిన ఇద్దరికి అక్కడ మాట మాట పెరగడంతో ఆరిఫ్ తన వద్ద ఉన్న కత్తితో ఆలీని పొడిచి దారుణంగా హత్య చేశాడని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కేసులో సీమా, ఆరిఫ్‌లను అరెస్టు చేసినట్లుగా వెల్లడించారు.

## నిరుద్యోగులకు మద్దతుగా వెళ్లిన పల్లా అరెస్ట్

రించాల్సింది పోయి.. పరామర్శించేందుకు వెళ్తున్నవారిని అడ్డుకోవడం అప్రమాస్వామికమన్నారు. ఇదేనా మీ ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన నేతలకు నిరుద్యోగుల ఆవేదన ఎందుకు అర్థం కావడం లేదని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని భారాస పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

## కమిషన్ ముందు సమాధానం ఇవ్వాలి

శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నో ప్రైవేట్ కంపెనీలు తక్కువ ధరకు విద్యుత్ ఇస్తామన్న మాజీ సీఎం కేసీఆర్ ఒప్పుకోకుండా ఛత్తీస్‌గఢ్ నుంచి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో కూడా అవినీతి జరిగిందని అన్నారు. నిజాలన్నీ జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌లో బయట పడతాయనే కేసీఆర్ భయపడుతన్నారని విమర్శించారు. తెలంగాణ ఓటర్లకు తెలివి లేదని, ఆంధ్ర ఓటర్లకు తెలివి ఉందని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఓటర్లకు, ఆంధ్ర ఓటర్లకు తెలివి ఉంది కాబట్టే రెండు రాష్ట్రాల్లో రజాకార్ల పాలనను తొలగించి ప్రజా పాలనను ఎంచుకున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని త్వరలో అన్ని సాక్ష్యాలతో ఎలక్షన్ కమిషన్ ముందుకి వెళ్తామని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, ఈడీ, సీబీఐ కేసుల్లో మే 6న కవిత బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్ఏ సెక్షన్-19 ప్రకారం.. కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది.ఈడీసీబీఐ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు కవిత బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.

## గవర్నర్ రాధాకృష్ణన్‌తో సిఎం రేవంత్ భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నామినేటెడ్ ఎంఎల్‌సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్ఎస్ నాయకులు శ్రవన్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు. ఈ క్రమంలో సిఎం భేటీలో ఈ అంశాలు కూడా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా కేబినేట్ భేటీ, అసెంబ్లీ సమావేశలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశాలను చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

# ఆపదలో నేస్తం ...



- రేండ్ల సమ్మన్న అపన్న హస్తం
- అమ్మ నాన్న ఫౌండేషన్ పేరిట పలువురికి చేయూత
- ఫౌండేషన్ పేరిట సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమ్మన్న
- తన తల్లిదండ్రుల పేరిట ఫౌండేషన్ ఏర్పాటు
- మాల దాసరి కులములో పెద్ద దిక్కుగా మారిన సమ్మన్న


అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:** అన్న అంటే నేనున్నానంటూ, ఆపదలో ఉన్న వారికీ అపన్న హస్తం అందిస్తూన్నారు నియోజకవర్గ కేంద్రానికి చెందిన రేండ్ల సమ్మన్న.తన తల్లిదద్రుల పేరిట అమ్మ నాన్న ఫౌండేషన్ ఏర్పాటు చేసి,పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు.స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో,ఎక్కువగా వారి మాల దాసరి కులములో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సహాయంతో పాటు,పలువురి కుటుంబాలకు బియ్యం బస్తాలను అందజేశారు.వర్ష కాలంలో ఒకరి ఇంటిలో నీరు కారుతుండడంతో వారు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న సమ్మన్న వారికీ తాటిపత్రి అందజేశారు.ఇలా తోచినంత నలుగురికి సహాయం చేసస్తూ, అమ్మ నాన్న ఫౌండేషన్ ను,సమ్మన్న తల్లిదండ్రులను,వారి గుండెల్లో స్థిర స్థాయిలో నిలిచేలా కృషి చేస్తున్నారు. ముఖ్యంగా వారి కులంలో ఎవరైనా చనిపోతే 50కేజీల బియ్యం బస్తాలను అంద జేస్తున్నా ఫౌండేషన్ ఇక నుండి క్వింటాల్ బియ్యంతో పాటు నూనె డబ్బాను అందజేయనున్నట్లు తెలిపారు.ఇలా గత నాలుగు సంవత్సరాల నుండి సామజిక సేవ చేస్తున్నారు సమ్మన్న. సమ్మన్నను చూసి మరో ఇద్దరు కూడా మేము ఉన్నాం అంటూ మేము కూడా చేయూత నందిస్తామంటూ తెలకపల్లి రమేష్,తెలకపల్లి ప్రభాకర్ ముందుకు వచ్చి వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూ అమ్మ నాన్న ఫౌండేషన్ కు ఒకరు గౌరవ అధ్యక్షులుగా,ఒకరు వైస్ చైర్మన్ గా పనిచేస్తున్నారు.

**వీలైనంతవరకు చేయూతనందిస్తా**

వీలైనంత వరకు నలుగురికి సహాయం అందించాలని అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మన్న అన్నారు.మనం ఎక్కడినుంచి వచ్చామో మన స్థాయిని ఎప్పుడు కూడా మరిచిపోవద్దని హితవు పలికారు. అమ్మ నాన్నల ఆశీషులతో,దేవుడి అనుగ్రహంతో భవిష్యత్ లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.ప్రస్తుతం సమ్మన్న తిరుమల నాథ దేవస్థానం వైస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు.







## పెరిగిన జియో ప్రీపెయిడ్ రీఛార్జ్ ధరలు తగ్గించాలి

**-డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్......**

**- యువజన సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ గ్రామాన యువజన సర్వేలు**

**-డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** టెలికం కంపెనీలు పెంచిన25% ధరలను వెంటనే తగ్గించాలని వినియోగదారులపై ఒకేసారి పది నుంచి 25% చార్జీలు పెంచడం సరే ఏంది కాదు, పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని అని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో డివైఎఫ్ఐ మండల నాయకులు నరేష్ అధ్యక్షుడు జరిగిన డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండలం కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం సంస్థలు వినియోగదారులపై ఇంత పెద్ద బార వేయడం సరికాదని, ఇంటర్నెట్ అలవాటు చేయించి ఇప్పుడు ఒకేసారి ప్రజలు దగ్గర ఇంత పెద్ద మొత్తం వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం అంటే స్పందించాలని, స్పందించి ఈ చార్జీలు వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కమిటీ సమావేశం సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పైన, ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన యువజన సర్వేలు నిర్వహిస్తున్నట్లు, ఈ సర్వేలో వచ్చిన సమస్యల పైన ఆందోళనలు చేయునట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సర్వేలు,సమస్యలపై ఆందోళనలకు కార్యకర్తలు నాయకులు అందరూ గ్రామాల్లోకి బస్సుల్లోకి వెళ్లాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 45 పైగా బస్తీలు డివిజన్లో గ్రామాల్లో సర్వేలు నిర్వహించినట్టు వివిధ సమస్యలు వచ్చినట్లు ఆయన సందర్భంగా చెప్పారు. ఖమ్మం రూరల్ మండలంలో కూడా గ్రామ గ్రామాన సర్వే నిర్వహించాలని ఆయన సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నంద్ర ప్రసాద్, ప్రతావనేని వెంకటేశ్వర్లు, అనీష్, అరవింద్, సోమరాజు,వెంకటేశ్వర్లు,సైదులు, మురళి, ముత్తయ్య, నరసింహారావు, చంటి, పాపారావు తదితరులు పాల్గొన్నారు...

## నలుగురు మహిళల ఆత్మహత్యా యత్నం

**కుమురంభీం ఆసిఫాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు :** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం గజ్జెడలో నలుగురు మహిళలు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లీ ముగ్గురు కుమార్తెలు పురుగుల మందు తాగి బలవన్మరణానికి యత్నించారు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు వారిని హుటాహుటిన కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మద్యానికి బానిసైన భర్త వేధింపులు తట్టుకోలేకే తన కూతుళ్లతో కలిసి మహిళ బలవన్మరణానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

## ఆదివాసుల సాగు భూమికి హక్కు కల్పించాలి


**-కొమరం భీం కాలని భూ సమస్య పైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కలసిన రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**




**తెలంగాణ ముచ్చట్లు ( నూగురు )** వెంకటాపురం ములుగు జిల్లా మండలంలోనిషెడ్యూల్డ్ ఏరియా లో రాజ్యాంగ బద్ధమైన ఆదివాసి సాగు చేస్తున్న భూమికి హక్కు పత్రాలు కల్పించాలి. గొండ్వాన సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిను కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోని ట్రైబల్ చట్టాలు అమలుకు నోచుకోవడం లేవని పూనెం సాయి వివరించారు.వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామ పరిధిలో గల కొమరం భీం కాలని ఆదివాసులు గత కొన్ని సంవత్సరాలుగా కొంత ప్రభుత్వ భూమిని చెట్టుచేమ కొట్టుకొని సదును చేస్తున్నట్టే అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై నాన్ ట్రైబల్ కి దారాదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.వెంకటాపురం మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న ఏ అధికారి కూడా స్పందించడం లేదు కానీ ఆదివాసి కొంత భూమిని సాగు చేస్తున్నట్టే గిరిజనేతరులు అధికారులు అడ్డుపడుతున్నారని తెలిపారు.సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అధికారం కలిగిన ఐటీడీఏ లను రాజకీయ జోక్యం లేకుండా అది ఆదివాసులకు న్యాయం జరిగే విధంగా బలోపేతం చేయాలన్నారు.కొమరం భీం కాలని ఆదివాసి భూ సమస్య పైన సానుకూలంగా స్పందించిన ప్రాజెక్ట్ అధికారి చిత్రా మిశ్రా ఈ సమస్య త్వరలో పరిష్కారానికి ఐటీడీఏ నుండి అధికారులని నియమిస్తామని పూర్తి విచారణ చేపడమని తెలిపారు,కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## పీయూష్‌గోయల్‌ను ఆహ్వానించిన సిఎం రేవంత్

**మర్యాదపూర్వక భేటీలో పలు అంశాలు చర్చ**



**హైదరాబాద్,జూలై1 :** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను సీఎం రేవంత్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈక్రమంలో జూలై 1వ తేదీ సోమవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధ్యయనం

- ఇతర రాష్ట్రాలకు బృందాలు
- ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ తప్పనిసరి
- ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన ఇండ్ల నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలి
- హౌజింగ్, రెవెన్యూ, ఐఅండ్‌పీఆర్ అధికారుల సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ సమీక్ష సమావేశానికి హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇతర రాష్ట్రాలకు అధికారులను పంపించి అధ్యయనం చేయించి త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క హౌజింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పిఆర్ శాఖల అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో పేదలకు అక్కడి ప్రభుత్వాలు నిర్మిస్తున్న ఇండ్ల నమూనాలు, లబ్ధిదారుల ఎంపిక విధానం గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో కచ్చితంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శర వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపత్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ ఇండ్ల నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యత హౌజింగ్ శాఖపై ఉందని గుర్తు చేశారు. ఎస్ ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్‌ఐజి, ఎంఐజి, హెచ్‌ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన హౌజింగ్ బోర్డు ఇండ్ల ఏర్పాటుకు రెవెన్యూ శాఖ నుంచి భూమిని సేకరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం చేయడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఇండ్లు నిర్మాణం చేయడానికి కావాల్సిన భూమి కొరకు హౌజింగ్ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం హౌజింగ్ శాఖ అధికారులు మూడు బృందాలుగా ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నట్టు అధికారులు డిప్యూటి సీఎంకు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలో చెన్నై, కర్ణాటకలో బెంగళూర్, మహారాష్ట్రలో ముంబాయి నగరాలకు హౌజింగ్ శాఖ అధికారులు వెళ్లి ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులు ఎంపిక, లబ్ధిదారులకు ఉండాల్సిన అర్హత తదితర విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వచ్చిన తరువాత ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని డిప్యూటి సీఎంకు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల గురించి ఆరా తీశారు. ఇప్పటి వరకు నిర్మాణమైన ఇండ్లు, ఇంక పూర్తి కావాల్సిన ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్‌ఎంసి పరిధిలో గత ప్రభుత్వం లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని 69 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసి 65 వేల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిందని అధికారులు వివరించారు. మిగత ఇండ్ల నిర్మాణం ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. డిజిటల్ భూ సర్వే చేయడానికి నిధులను ఇవ్వాలని అధికారులు డిప్యూటి సీఎంను కోరారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

- సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన
- పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ జిల్లా తోడేళ్లగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువను పరిశీలిస్తారని పేర్కొన్నారు. 10 గంటలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం చేరుకొని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ ఆకేరు జలధారను సందర్శిస్తారని తెలిపారు. 11 గంటలకు దమ్మాయిగూడెంలో సొరంగ ప్రవేశ భాగాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. 11:30 గంటలకు బీరోలు కెనాల్ సొరంగ ఆడిట్ ను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి మండలం పోచారం కెనాల్ సొరంగ నిష్క్రమణ భాగాన్ని, మధ్యాహ్నం 1:30 గంటలకు నర్సింహులగూడెం గ్రావిటీ కెనాల్ ను పరిశీలిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తున్న పాలకులు

- ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం
- మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలి
- హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని నేటి పాలకవర్గాలు అగౌరపరుస్తున్నారని షెడ్యూల్ కులాల మధ్య చిచ్చుపెట్టే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతలు ఐక్యంగా ఉద్యమించాలని ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ తెలిపారు సోమవారం మాల మహానాడు ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం మరియు డాక్టర్స్ డే వేడుకలు ఖమ్మం పట్టణం లోని భక్త రామదాసు కలా క్షేత్రంలో నిర్వహించడం జరిగింది మాల మహానాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐకమత్యంతో ఉద్యమానికి సిద్ధం కావాలని వర్గీకరణ వ్యతిరేకంగా మాలల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గుంతెటి పిలుపునిచ్చారు గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన ఎస్సీ లను వర్గీకరించాలని మంద కృష్ణ చేస్తున్న పోరాటం సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని పల్లా అన్నారు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ మాలలు ఐక్యమై ఎస్సీల రిజర్వేషన్లు పెంపుకై ఉద్యమించాలని ఐక్య ఉద్యమాలకు మాలలు నాయకత్వం వహించాల్సిన అవసరం ఆసన్నమైందని లింగాల అన్నారు అనంతరం డాక్టర్స్ డే వేడుకల సందర్భంగా ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ జగదీష్ ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ బాబు రత్నాకర్ డాక్టర్ స్వర్ణకుమారి డాక్టర్ దామల్ల వెంకట్ డాక్టర్ తెనాలి సురేష్ డాక్టర్ పవన్ డాక్టర్ మెట్టు సుందర్రావు డాక్టర్ మెట్టు శ్రీదేవి సామాజిక సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావులను శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మోటపోతుల బాబురావు మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు కొరివి దయానంద్ ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు కోశాధికారి ఎజ్జు ఏలియా పట్టణ అధ్యక్షులు తురక నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కొప్పుల నరసింహారావు పేరం మల్లయ్య తలారి రాధాకృష్ణ ఎర్ర గంగాధర్ కుమ్మరి వీరబాబు గాదిరి బాబు కొప్పుల రామారావు కర్నే రాములు కందులు చిన్నప్ప నామ ఏసురత్నం పిల్లి సురేందర్ సోమందుల రాములు బి రమేష్ పెరమాలపల్లి భాస్కర్ తెలగ మల్ల కాశయ్య బట్ట పోతుల ప్రకాశం బైరం ప్రసాద్ పాగా యోనా మహిళా ప్రతినిధులు జక్కం స్వాతి కాశీ మల్ల భవాని బండ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్స్ డే పురస్కరించుకొని స్థానిక డాక్టర్లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జి ఐ ఓ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ క్యాంపస్ ఆర్గనైజర్ మేహాజుజా సిద్రా, మీడియా ఇంచార్జ్ హలీమా సభ్యులు ఫరీనా అఫ్సహ,హాఫ్స సాదియా ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని స్థానిక డాక్టర్లను కలిసి జ్ఞాపిక ను ఇచ్చి వారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిద్రా వైద్యులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిత్యం రకరకాల అనారోగ్యాలు, ఎక్సిడెంట్లతో ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆస్పత్రులకు వచ్చే వేలాది రోగులకు ప్రాణాలు కాపాడటమే పరమావధిగా భావించి పగలు రాత్రి పని చేస్తూ ప్రజాసేవకు డాక్టర్లు తమ జీవితాలను అంకితం చేస్తారని వారి సేవలను కొని ఆడారు. భారతరత్న గొప్ప వైద్యులు భారతరత్న పురస్కార గ్రహీత డాక్టర్ బి సి రాయ్ జ్ఞాపకార్థం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు.



## చిన్నారులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ చిన్నారులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా లోని వంశీకృష్ణ ఫంక్షన్ హాల్లో సోమవారం అశోక్ నాయక్ కుమార్తె, కుమారుని ఓణీల, పంచకట్టు వేడుక జరిగింది. ఈ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి చిన్నారులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు అజ్మీర రామ్మూర్తి నాయక్ , మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అమ్మ ఆదర్శ పాఠశాలకు దారేది!!

### -పాఠశాల ప్రాంగణంలో వరద నీటిలో నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులు
### - చినుకు పడితే చిత్తడే
### - లక్షలు ఖర్చుపెట్టి మరమ్మత్తులు చేపట్టిన తీరని విద్యార్థుల గోసలు
### - అయోమయంలో విద్యార్థులు తల్లిదండ్రులు

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతులు చేపట్టారు. అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తులో ఒకటైన ' పాఠశాల ప్రాంగణంలో పారిశుద్ధ మరమ్మత్తులను' మరిచారు. పాఠశాల ప్రాంగణంలో మట్టిని వేయలేదు. దీంతో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పాఠశాల ప్రాంగణంలో వరద నీరు చేరుకుంది. విద్యార్థులకు తరగతి గదిలోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లక్షలు పెట్టి ప్రభుత్వం మరమ్మతులు చేపట్టిన పాఠశాల ప్రాంగణం మాత్రం విద్యార్థులకు అనుకూలంగా లేకపోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదే రకంగా కొనసాగితే రానున్న వర్షాకాలంలో పూర్తిగా చెరువులు తలపించే విధంగా పాఠశాల ప్రాంగణం ఉంటుందని, విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా కొనసాగితే విద్యార్థులను పాఠశాలకు ఏ విధంగా పంపించాలో అర్థం కాక విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వం ఓ పక్క ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్యను అందిస్తుందని చెబుతుంది. కానీ దీనికి భిన్నంగా పాఠశాలలో పరిస్థితులు ఉన్నాయని అధికారులు వెంటనే స్పందించాలని, పాఠశాల ప్రాంగణంలో మట్టిని నిప్పి విద్యార్థులకు అనుగుణంగా ఉండేటట్టు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి



మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ నర్సింగ్ హోం స్టాఫ్ నర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబూమియా అన్నారు. మక్తల్ పట్టణంలోని అర్ అండ్ బీ అతిథి గృహంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తోపాటు ఇతర వైద్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అత్యవసర సమయాల్లో ప్రజల శారీరక సమస్యలను నయం చేసే వైద్యులు దైవంతో సమానమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే,వైద్యులు పునర్జన్మ ఇస్తారని అన్నారు. ప్రముఖ వైద్యులు, పశ్చిమ బెంగాల్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ బిపిన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత రత్న పురస్కారం అందుకున్నారని, ఆయన జయంతి, వర్ధంతి జులై 01 నే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పార్వతి, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రాణేశ్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రాము, డాక్టర్ రాజేశ్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాల్సిందే

### రాజ్‌భవన్‌ను ముట్టడించిన విద్యార్థి సంఘాలు

హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : విద్యార్థి, యువజన సంఘాల నేతల రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, ఎన్టీఏను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థి, యువజన ఐక్య కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అపాయింట్‌మెంట్ ఇచ్చేందుకు గవర్నర్ నిరాకరించడంతో రాజ్‌భవన్ ముట్టడికి నేతలు బయలు దేరారు. పీపుల్స్ ప్లాజా నుంచి రాజభవన్ వరకు ర్యాలీగా బయలుదేరిన విద్యార్థి సంఘాల నేతలను ఐమ్యాక్స్ సర్కిల్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే వారిని గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌కు తరలించారు. రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సహా ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వీజేఎస్, ఏఐపీఎస్‌యూ, పీవైసీ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, వైజేఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని రుజువైనా కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ పరీక్షలు రద్దు చేయకుండా మౌనంగా ఉండడం దుర్మార్గమని మండిపడ్డారు. గత 20 రోజుల నుంచి నీట్ విద్యార్థుల పక్షాన అన్ని సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా 70 వేలకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశారన్నారు. అపాయింట్‌మెంట్ అడిగినా కిషన్ రెడి స్పందించకపోవడంతో ఆయన ఇంటిని ముట్టడించామని తెలిపారు. స్టూడెంట్ మార్చ్ నిర్వహించామని.. సిగ్నిచర్ కాంపెయిన్ చేశామ నిన్న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేశామని చెప్పారు. గవర్నర్‌కు నీట్ విద్యార్థుల పక్షాన రిప్రెసెంటేషన్ ఇవ్వడానికి అపాయింట్‌మెంట్ కోరితే ఇవ్వలేదని.. అందుకే రాజ్‌భవన్ ముట్టడికి బయలుదేరమని వెల్లడించారు. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద మహా దీక్ష చేస్తామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే నీట్ కౌన్సిలింగ్ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు బంద్ పిలుపునిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా ఎన్టీఏను, నీట్ పరీక్షలు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

## నిరుద్యోగుల పట్ల పోలీసుల తీరు ఇదేనా

### - పరామర్శకు వెళ్లిన వారిపై లాఠీఛార్జీయా
### - గాంధీ ఆసుపత్రి ఘటనపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగ యువకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ హక్కుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్‌ను పరామర్శించేందుకు వెళితే నిరుద్యోగ యువకులపై లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని మండిపడ్డారు. ప్రజాపాలనలో పరామర్శించటం, నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఆక్షేపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే నిరుద్యోగులను తరుముతూ పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని ఆరోపించారు. అటు నిరుద్యోగ యువకుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్ పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతినిధులకు కూడా పోలీసులు అడ్డుకున్నారు. మోతీలాల్‌ను కలవకుండా అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వారికి సంఘీభావం తెలుపుతున్న యువకులు, ప్రతిపక్షాల నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ దమననీతికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నిరుద్యోగులు, యువకులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లను వెంటనే జారీ చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పక్రియ ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.



## క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం జిల్లా నుంచి 27 మంది ఎంపిక

మక్తల్,తెలంగాణ ముచ్చట్లు: రాష్ట్రంలోని ఆయా క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంపిక పరీక్షలో నారాయణపేట జిల్లా నుంచి 29 మంది ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్ తెలిపారు. ఎంపికైన వారు ఈనెల 11,12 రెండ్రోజుల్లో హకీం పేట క్రీడా పాఠశాలలో నిర్వహించే ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు. 11న ఉదయం అక్కడికి వెళ్లి రిపోట్ చేయాలని పేర్కొన్నారు. వీరిలో 18 మంది బాలురు ,11 మంది బాలికలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన వారు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఎన్ .మహిత మద్దూరు,ఎం. సాయి ప్రవలిక పెద్దాపూర్,కే.హయతి నారాయణపేట ,ఉడత శ్రీవల్లి దామరగిద్ద, వి.శ్రీలక్ష్మి ఉజ్జల్లి , జే .అనిత ఉజెల్లి,కే.భ్రమరాంబిక ఉజ్జల్లి, పి .అభిజ్ఞ మక్తల్ ,సత్తి సారిక దామరగిద్ద,జ్యోతి మీనన్ నర్వ, సింధు,మక్తల్,ఎంపికయ్యారు. బాలుర విభాగంలో భాగంలో డి లింగప్ప. మక్తల్ ,కే.పవన్ కుమార్ ఉజ్జల్లి ,రాజేష్ జక్లేర్ బి. అర్జున్ ఉజ్జల్లి టి. విశ్వనాథ్ జక్లేర్ ,బి. అరవింద్ మక్తల్,సి. మోహన్ బాపనపల్లి, జి. వికాస్ మల్కాజ్ గిరి, డి. అభినవ్ సాయి మద్దూర్,ఎం అఖిల్ ,జక్లేర్ , పి. ఆంజనేయులు ఉజ్జల్లి ,జి సంతోష్ బాపనపల్లి , యూ.శ్రావణ్ కుమార్,మక్తల్, ఏ.సాయికిరణ్ ,జాజాపూర్, జి.రోహిత్ గుండు మాల్, జి. మణికంఠ,ఉజ్జల్లి,యశ్వంత్ గౌడ్ మాగనూర్, తిరుమల్లేష్ మాగనూర్, ఎంపికయ్యారు. వీరు ఎంపికల కోసం విద్యార్థి సంబంధించిన బోనా ఫైడ్, ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్, 3వ తరగతి ప్రగతి పత్రం, 5 ఫోటోలు తీసుకుని ఉదయం 7 గంటల వరకు హాకీం పేట క్రీడా పాఠశాల వద్ద హాజరు కావాలని కోరారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: లయన్స్ క్లబ్ సేవా భవనం నందు సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయ వంతం అయిందని క్లబ్ అద్యక్షులు అంబాదాస్ అన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ,లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయ వంతం అయిందని అన్నారు.శిబిరంలో డాక్టర్ ప్రమోద్ గారు 110 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 60 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగిందన్నారు.అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రమోద్ ను లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ ఏం.వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్,డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డి.వీ చారి , జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# సంజయ్ పార్టీ వీడడంతో జగిత్యాలకు శని వదిలింది

- ఎంగిలిమెతుకుల కోసం సంజయ్ ఎగిరి పోయిండు
- కవిత సహా అనేకమంది ఆయనను లీడర్ చేసింద్రు
- జీవన్ రెడ్డి కూడా చేరికలను ఆహ్వానించడం లేదు
- దమ్ముంటే ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- గతంలో మేము బాజాప్తా పార్టీని విలీనం చేయించాం
- జగిత్యాల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్



జగిత్యాల,జూలై1తెలంగాణ ముచ్చట్లు : గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేలమంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 2014లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు. ÷ళివంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలే? ఎవరు పిచ్చి కుక్క? ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ ను కొట్టాలా? రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్నారు. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మోనోడివి. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్ గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్ లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలని అన్నారు. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది. 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు? మోదీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమి లో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది. ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే కాదు. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్ లకు కూడా ఎదురుదెబ్బ తగిలిందన్నారు. 20 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు. వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు. జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉంది. జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారు. కుండ పగిలితే పగిలింది. కానీ కుక్క బుద్ధి తెలిసిందన్నట్లుగా మీ ఎమ్మెల్యే బుద్ధి తెలిసింది' అని కేటీఆర్ మాట్లాడారు.

# మరో రిటైర్డ్ అధికారికి అందలం

## సలహాదారుగా శ్రీనివాసరాజు నియామకం

హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేఎస్ శ్రీనివాసరాజు నియమితులయ్యారు. మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారుగా ఆయన వ్యవహరించ నున్నారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవోగా సుదీర్ఘకాలంగా పనిచేసిన కేఎస్ శ్రీనివాసరాజు వీఆర్ఎస్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ఐఏఎస్ క్యాడర్‌లో 2001 బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో వైజాగ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న సమయంలో టీటీడీ జేఈవోగా నియమితులయ్యారు. ఏప్రిల్ 20వ తేదీన జేఈవోగా బాధ్యతలు తీసుకుని 2019 జూన్ వరకు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎనిమిదేళ్ల రెండు నెలలపాటు పనిచేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల్లో జేఈవోగా విధులు నిర్వహించి, టీటీడీలో తనదైన ముద్ర వేశారు. అయితే జగన్ ప్రభుత్వం వచ్చాక ఆయన ఇంటర్ కేడర్‌పై తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. తెలంగాణలో నాలుగేండ్ల పాటు రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. మార్చి నెలతో డిప్యుటేషన్ గడువు ముగియడంతో పొడిగింపునకు క్యాట్‌ను ఆశ్రయించారు. అనుమతి రాకపోవడంతో ఏపీకి రాక తప్పలేదు. గత మే నెలలో ఏపీ సీఎస్‌కు రిపోర్టు చేశారు. టీటీడీ ఈవోగా వచ్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేసినా కూటమి ప్రభుత్వం శ్యామలరావును ఈవోగా నియమించింది. దీంతో ఈనెల 19వ తేదీన శ్రీనివాసరాజు వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో గత వారం ఆమోదం తెలుపుతూ ఏపీ ప్రభుత్వ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కల నెరవేరుస్తాం

- బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయిస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ పథకాని భద్రాచలం రాములవారి సన్నిధిలో ప్రారంభించామని చెప్పారు. ఈ ఏడాది పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని ఇందుకు అనుగుణంగా వచ్చే బడ్జెట్లో నిధుల కేటాయింపులు కూడా జరుపుతున్నామని వెల్లడించారు. సచివాలయంలో హౌసింగ్ పై ఆయన సమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 22.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి, మొదటి దశలో ఈ ఏడాది నియోజకవర్గానికి 3 వేల500 ఇండ్ల చొప్పున 4 లక్షల16 వేల 500 ఇండ్లు, రిజర్వ్ కోట కింద 33 వేల 500 ఇండ్లు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఇందుకు అవసరమైన 22 వేల 500 కోట్ల రూపాయలను బ్జడెట్లో కేటాయించాలని ఆర్థిక శాఖ మంత్రికి వెల్లడించామన్నారు. గడచిన పది సంవత్సరాలలో సొంత ఇంటి సాకారం అనేది పేదవారికి అందని ద్రాక్షలా మారిందని మంత్రి పొంగులేటి ఆవేదం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికి కనిపిస్తున్నాయని అన్నారు. పేదలు ఆత్మగౌరంతో బతకాలన్న ఆలోచనతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఖాయం

## సీతక్కకు హోంమంత్రి పదవి వస్తుందన్న దామోదర

హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని రావడంతో పాటు, గవర్నర్ రాధాకృష్ణన్‌కు కలిసి చర్చించడంతో మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊంపదుకున్నాయి. ఇటీవలే మైకమాండ్ వద్ద మంత్రివర్గ విస్తరణపై చర్చించినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో త్వరలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆయన సోమవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురి మంత్రులశాఖలు సైతం మారే అవకాశాలున్నాయన్నారు. సీతక్కకు హోంమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు. రాజగోపాల్‌రెడ్డి, దానం నాగేందర్, నిజామాబాద్ నుంచి ఒకరికి మంత్రివర్గంలో స్థానం లభించే అవకాశం ఉందన్నారు. రాజకీయాలు పరిస్థితులను బట్టి మారుతుంటాయన్నారు. 2018 ఎన్నిలకు ముందు ప్యారాషూట్లకు టికెట్లు లేవని రాహుల్ గాంధీ చెప్పారని.. కానీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ల కేటాయింపు జరిగిందన్నారు. త్వరలో వైద్యశాఖలో ప్రక్షాళన, సంస్కరణలు తీసుకువస్తామన్నారు. వైద్యశాఖలో రెండే విభాగాలు ఉండాలన్నారు. ఇందులో ఒకటి అడ్మినిస్ట్రేషన్,రెండు ఎడ్యుకేషన్ అన్నారు.

# తమిళనాడులో ఆర్‌టిఏ అధికారుల పర్యటన

## అక్కడి విధానాలపై అధ్యయనం

హైదరాబాద్,జూలై1తెలంగాణ ముచ్చట్లు : తమిళనాడు రాష్ట్రంలో తెలంగాణ రవాణా శాఖ అధికారుల అధ్యయనం చేసింది. తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశాల మేరకు తెలంగాణ రవాణా శాఖ అధికారుల బృందం రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎం వి ఐ జింగ్లి శ్రీనివాస్‌లు తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసేందుకు వెళ్లారు.రెండు రోజుల పర్యటన లోభాగంగా తమిళ నాడు రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో రవణా అధికారులు సోమవారం భేటి అయ్యారు. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్, వాహన్ పోర్టల్, స్క్రాపింగ్ పాలసి, పన్నుల విధానం, ఆదాయ వివరాలు, చెక్ పోస్టు ల పని తీరు, ఆన్ లైన్ సర్వీసులు తదితర అంశాలు తమిళనాడు లో అమలవుతున్న తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో 4 బృందాలు పర్యటించి ఆయా రాష్ట్రాలలో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయగా ఈ రోజు రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యం లోని అధికారుల బృందం జూలై 1 , 2 తేదిలలో పర్యటిస్తుంది. వీరి అధ్యయనానికి తోడ్పాటు గా తమిళనాడు జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సురేష్ , ఆర్ టి వో సంపత్ కుమార్ , ఎం వి ఐ కార్తీక్ లను తమిళనాడు రవాణా శాఖ నియమించింది త్వరలో కమిషనర్ కు నివేదిక సమర్పిస్తామని చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు..

# 4న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

హైదరాబాద్,జూలై1 తెలంగాణ ముచ్చట్లు : 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ వివరాలు వెల్లడించారు. బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్రం నిర్వాకం వలన లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, ఐఐటి ప్రవేశాల్లో రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలని, యూనివర్సిటీల్లో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని, విద్యార్థులు, విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని కోరుతూ బంద్ చేస్తున్నామన్నారు.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



# దేవియాని శర్మ.. బికినీలో బ్లాస్టింగ్ గ్లామర్



గ్లామర్ బ్యూటీస్ కి సోషల్ మీడియాలో కేరాఫ్ అడ్రస్ అంటే ఇన్ స్టాగ్రామ్ అని చెప్పాలి. ఒకప్పుడు అవకాశాల కోసం క్యాస్టింగ్ ఏజెంట్ లకి ఫోటోలు ఇచ్చి, మోడల్ కో-ఆర్డినేటర్లుతో ఫాలో అప్ చేయించుకునేవారు. అయితే బ్యూటీస్ కి ఇప్పుడు అంత అవసరం ఉండటం లేదని చెప్పొచ్చు. దర్శక, నిర్మాతలు కూడా నేరుగా ఇన్ స్టాగ్రామ్ లో అందాల భామల ప్రొఫైల్స్ చూసి తమ సినిమాలు, వెబ్ సిరీస్ లలో హీరోయిన్స్ గా సెలక్ట్ చేసుకుంటున్నారు. నార్త్ ఇండియన్ బ్యూటీస్ కి సౌత్ లో ఎప్పుడు డిమాండ్ ఉంటుంది. సైతాన్, సేవ్ ది టైగెర్స్ వెబ్ సిరీస్ ల ద్వారా పాపులర్ అయిన నార్త్ ఇండియన్ బ్యూటీ దేవియాని శర్మ. ఈ అమ్మడు సైతాన్ లో చేసిన భయంకరమైన పెర్ఫార్మెన్స్ ని ఎవరు కూడా మర్చిపోరు. అలాగే సేవ్ ది టైగెర్స్ లో కార్పొరేట్ విమెన్ గా అదే స్థాయిలో ఆటిట్యూడ్ ఉన్న క్యారెక్టర్ లో నటించి మెప్పించింది. మహి వి రాఘవ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ లతో దేవియాని శర్మకి టాలీవుడ్ లో మంచి గుర్తింపు వచ్చింది. రొమాంటిక్ మూవీతో ఈ బ్యూటీ టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తరువాత సినిమాలలో పెద్దగా అవకాశాలు రాకపోయిన వెబ్ సిరీస్ లలో మాత్రం ఛాన్స్ లు అందుకుంది. అనగనగా అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. అయితే దేవియాని శర్మకి బాగా పేరు తీసుకొచ్చింది మాత్రం సైతాన్ అని చెప్పాలి. ఇదిలా ఉంటే ఈ హాట్ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన హాట్ అండ్ గ్లామరస్ ఫోటోలని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాగ్రామ్ లో బ్లాక్ కలర్ సింగిల్ పీస్ బికినీలో అదిరిపోయే ఫోటోని షేర్ చేసింది. ఈ ఫోటో కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది. దేవయాని శర్మ బికినీలో అదిరిపోయిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ బ్యూటీ గ్లామర్ కు తగ్గట్టుగా మంచి ఆఫర్స్ వస్తే టాలీవుడ్ లో గ్లామర్ క్వీన్ అయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ బ్యూటీ ఎంత బోల్డ్ గా ఉందో పెర్ఫార్మెన్స్ కూడా అంతే బోల్డ్ గా ఉంటుందని సైతాన్ వెబ్ సిరీస్ చూసిన వారు కామెంట్స్ చేస్తున్నారు. అంజలి ఝాన్సీ వెబ్ సిరీస్ లో కూడా దేవియాని శర్మ కీలక పాత్రలో కనిపించింది.

# శోభిత నడుము నయగారం



ఆమె నడుము నయగారం.. ఆ వాలు చూపుల్లో దాగి ఉంది గమ్మత్తు..! అందుకే యూత్ ఈ భామ అందానికి ఫిదా అయిపోయారు. నేడు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ ఉన్న స్టార్ గా ఎదిగింది తెలుగమ్మాయి శోభిత ధూళిపాల. టాలీవుడ్ టు బాలీవుడ్ శోభిత హవా అసాధారణంగా ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. వరుసగా కొన్ని బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ లలో నటించిన శోభిత, ఇండస్ట్రీ క్రేజీ చిత్రాల్లోను నటించేస్తోంది. మేడ్ ఇన్ హెవెన్, నైట్ మేనేజర్ వంటి విజయవంతమైన వెబ్ షోలలో తన మరపురాని నటనతో అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. విమర్శకుల ప్రశంసలు పొందిన దేవ్ పటేల్ %-%మంకీ మ్యాన్%-% చిత్రంతో హాలీవుడ్ లోను అడుగుపెట్టింది. వైవిధ్యమైన పాత్రల్లో అద్భుత నటన, ఆహార్యంతో మెప్పిస్తున్న ఈ బ్యూటీ నటిగా ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పిందనడంలో సందేహం లేదు. తదుపరి అడివి శేష్ తో క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో నటిస్తోంది ధూళిపాల. వెండితెరపై ధూళిపాళ మరిన్ని ప్రయోగాలు చేయాలని కూడా అభిమానులు కోరుకుంటున్నారు. ఇటు హిందీ-తెలుగు చిత్రాల్లో నటిస్తూనే హాలీవుడ్ లోను నటనను కొనసాగిస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. శోభిత ట్రైన్డ్ భరతనాట్యం కళాకారిణి. అందుకే అభినయనేత్రిగా హృదయాలను గెలుచుకుంటోంది. ప్రస్తుతం సితార అనే చిత్రంలో నటిస్తోంది.

# ఇక ఆ పనిలోనే బిజీబిజీగా..



రాజమౌళితో సినిమా అంటే ఒక మూడేళ్లు కంప్లీట్ గా అతనితో కలిసి జర్నీ చేయడానికి రెడీ కావాల్సిందే. బాహుబలి సిరీస్, ఆర్ఆర్ఆర్ లతో పాన్ ఇండియా ట్రెండ్ క్రియేట్ చేసి సక్సెస్ కొట్టిన రాజమౌళి ఇప్పుడు పాన్ వరల్డ్ పై ఫోకస్ చేశారు. ఆర్ఆర్ఆర్ మూవీకి ఇంటర్నేషనల్ లెవల్ లో గుర్తింపు రావడంతో సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయబోతున్న ప్రాజెక్ట్ ని పాన్ వరల్డ్ మూవీగా సిద్ధం చేయబోతున్నారు. ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయ్యిందంట. రీసెంట్ గా కీరవాణి ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేశారు. మూవీలో సూపర్ స్టార్ మహేష్ బాబు క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని, హాలీవుడ్ లెవల్ లో వరల్డ్ వైడ్ గా ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యే విధంగా ఆ పాత్ర ఉంటుందంట. దానికోసం రాజమౌళి ప్రత్యేకంగా లుక్ టెస్ట్ చేస్తున్నారంట. డిఫరెంట్ లుక్స్ ని ఆ క్యారెక్టర్ కోసం జక్కన్న ప్రయత్నం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం మహేష్ బాబు, రాజమౌళి అదే పనిలో బిజీగా ఉన్నారంట. లుక్ టెస్ట్ కంప్లీట్ అయితే మహేష్ బాబు దానికి తగ్గట్లు మేకోవర్ అవ్వడానికి రెడీ అవుతున్నారు. నెక్స్ట్ వర్క్ షాప్ స్టార్ట్ అవ్వనుందని టాక్ వినిపిస్తోంది. దీంతో పాటు స్టోరీబోర్డు వర్క్ కూడా జరుగుతుందంట. ఈ సినిమా కోసం హాలీవుడ్ యాక్టర్స్ ని రాజమౌళి రంగంలోకి దించుతున్నారనే టాక్ ఉంది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై అత్యధిక బడ్జెట్ తో ఈ చిత్రాన్ని కెఎల్ నారాయణ నిర్మించబోతున్నారు. 700o కోట్ల బడ్జెట్ ఈ మూవీకి ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా. సినిమా షూటింగ్ మొత్తం అమెజాన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందంట. వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్ గా సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ చిత్రంలో కనిపిస్తాడంట.

# మనలో మన మాట: కల్కి లైన్ యశోద నుంచి తీసుకున్నారా?



బాలీవుడ్.. టాలీవుడ్.. మాలీవుడ్.. ఇలా వుడ్ ఏదైనా 'కల్కి 2898ఏడీ' మూవీ హాట్ టాపిక్ గా మారింది. రికార్డు కలెక్షన్లతో బాక్సాఫీస్ దుమ్ము దులుపుతోంది. గడిచిన కొంతకాలంగా నిశ్శబ్ధంగా.. నిస్తేజంగా ఉన్న సినిమా ఇండస్ట్రీలో ఈ మూవీ బజ్ తో కొత్త ఉత్సాహం పొంగిపొర్లుతోంది. చెప్పాలనుకున్న కథను సరైన రీతిలో చెప్పాలే కానీ.. వందలాది కోట్లు ఖర్చు చేసినా.. ఇట్టే తిరిగి వచ్చేస్తాయన్న భరోసాను మరోసారి ప్రూవ్ చేసింది కల్కి. ఈ సినిమా గురించి కథలు కథలుగా ఇప్పుడు చెప్పుకుంటున్నారు. కలెక్షన్లు మొదలు సినిమాలోని పలు పాయింట్లను ఆసక్తికర చర్చ జరుగుతోంది. అదే సమయంలో పార్టు2 ఎప్పుడు? దీనికి సంబంధించిన షూటింగ్ ఎంతవరకు వచ్చింది? లాంటి ప్రశ్నలు ఇప్పుడు హాట్ చర్చగా మారాయి. తాజాగా ఈ చిత్ర నిర్మాణ సంస్థకు పెద్దతలకాయ అశ్వినీదత్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రెండో పార్టుకు సంబంధించి 60 శాతం షూటింగ్ పూర్తైనట్లుగా పేర్కొన్నారు. దీంతో.. మిగిలిన 40 శాతం షూట్ ఎప్పుడు? సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే.. ఈ మూవీ విడుదలైన మూడో రోజు నుంచి ఈ సినిమాకు సంబంధించి ఒక కొత్త చర్చ షురూ అయ్యింది. కల్కి సినిమా మూలకథ ఏమిటన్నది చూస్తే.. తాను ఇచ్చిన ఫార్ములాను అమ్మాయిల గర్భంలో 90 రోజులకు మించి ఉన్న వారి కోసం చూడటం.. సాధ్యం కాకపోతే వారి నుంచి సీరంను ఎక్స్ ట్రాక్ట్ చేసి.. వారిని బూడిద చేసేయటం.. ఆ సీరంను సుప్రీం యాస్కిన్ తీసుకోవటం.. తన శక్తిని పెంచుకోవటం చేస్తుంటారు. ఈ క్రమంలో సుమతి కడుపులో అంచనాలకు మించిన గర్భం నిలవటం.. దాన్ని ఆమె గుట్టుగా దాచి ఉంచుతుంది. ఆ విషయం సుప్రీం యాసిన్ టీంకు తెలిసి.. ఆమె గర్భం నుంచి సీరంను ఎక్స్ ట్రాక్ట్ చేసే వేళలో.. ఒక్క చుక్కను మాత్రమే తీసుకోగలుగుతారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com